నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 26, 2023
MAHABUBABAD
పేజీలు : 12
PAGES



నెల్లికుదురులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత

## అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సమష్టిగా పనిచేసి గులాబీ జెండాను ఎగురేద్దాం

- పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- కాంగ్రెసోళ్లొస్తే మనం ఆగమవుతామనే విషయం తెలియజేయాలి
- టీం వర్క్‌తో శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవాలి
- మానుకోటలో 27న జరుగనున్న సీఎం కేసీఆర్ సభను సక్సెస్ చేయాలి
- మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ కవిత

8

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ కవిత సూచించారు. నెల్లికుదురులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సమష్టిగా పనిచేసి గులాబీ జెండాను ఎగరేద్దామని అన్నారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు బార్డర్‌లోని సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెసోళ్లొస్తే మనం ఆగమవుతామనే విషయాన్ని తెలియజేయాలన్నారు. టీం వర్క్‌తో ముచ్చటగా మూడోసారి శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవాలని కోరారు. మానుకోటలో 27న జరుగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

*- నెల్లికుదురు, అక్టోబర్ 25*



పాలకుర్తిలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## సమన్వయంతో పనిచేద్దాం

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
- సంక్షేమ పథకాలతోనే విజయం
- పాలకుర్తిలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదు
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8లో

### పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలి

నాయకులు, కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉండొద్దని, చిన్నచిన్న మనస్పర్థలున్నా వాటిని వీడి పార్టీ గెలుపు కోసం సమన్వయంతో పనిచేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యకర్తలకు సూచించారు. బుధవారం పాలకుర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే విజయపథం వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. పాలకుర్తిలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదన్నారు.

*- పాలకుర్తి రూరల్, అక్టోబర్ 25*



మరిపెడలో మాట్లాడుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

## నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్నా..

మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలి

- మరిపెడను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చా
- స్థానికేతరులకు అవకాశం కల్పిస్తే పదేళ్ల ప్రగతి వెనక్కిపోతుంది
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా

8

## బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

8లో



సింగారంలో కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే హరిప్రియా నాయక్, జడ్పీ చైర్‌పర్సన్ బిందు

- దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్
- మారిన ఇల్లందు నియోజకవర్గ రూపురేఖలు
- ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- జడ్పీ చైర్‌పర్సన్ బిందుతో కలిసి ఎన్నికల ప్రచారం

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా

- సీఎం కేసీఆర్ నాకు పునర్జన్మ ప్రసాదించారు
- ములుగు జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- కొత్తగూడలో లంబాడాల ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన మాజీ ఎంపీ సీతారాంనాయక్
- బీఆర్ఎస్‌లో చేరిన గాంధీనగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు

2



లంబాడాల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి